# ఇళ్లే అడ్డాలుగా పేకాట

- కిరాయి ఇళ్లు తీసుకుని నిర్వహణ
- అక్కడే మందు, విందు ఏర్పాటు
- నగరంలో పేట్రేగుతున్న పేకాట ముఠాలు
- బలవుతున్న పేద, మధ్యతరగతి ప్రజలు



హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త: నగరంలో పేకాట స్థావరాలు విచ్చలవిడిగా వెలుస్తున్నాయి. గత కొంతకాలం క్రితం శివారు ప్రాంతాల్లోనే ఎక్కువగా ఆడే వారు కానీ ఇటీవల ఆటగాళ్లు తమ పంథా మార్చేశారు. ఎవరికీ అనుమానం రాకుండా ఇండిపెండెంట్ హౌజ్‌లను, అపార్ట్ మెంట్‌లలో ప్లాట్‌ను కిరాయికి తీసుకుని గుట్టచప్పుడు కాకుండా నిర్వహిస్తున్నారు. తాను కిరాయికి తీసుకున్న రూంలోనే మందు,విందు ఏర్పాటు చేసి వారినుండి కొంత డబ్బును వసూలు చేస్తున్నారు నిర్వాహకులు. తమకు పరిచయం ఉన్నవాళ్లను, పేకాటరాయుళ్లకు సమాచారం ఇస్తున్నారు. నిర్వాహణలో ఆడే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొంత మందిని చుట్టుప్రక్కల ప్రాంతాల్లో కాపలాగా పెడుతున్నారు. ఎలాంటి అనుమానాదాస్పద వ్యక్తులు కనిపించినా.. పోలీసులు వచ్చినా సమాచారం ఇవ్వాలంటూ రోజుకు ఒక్కొక్కరికీ 500 చొప్పున అప్పజెప్పుతున్నారు. దీంతో పేకాట మూడు పువ్వులు అరుకాయలుగా విరజిల్లుతుంది. నిత్యం చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం కొనసాగిసిస్తున్న పేద,మధ్య తరగతికి చెందిన వ్యక్తులు అత్యాశకు పోయి ఉన్నసొమ్మును పోగొట్టుకుట్టుకుంటున్నారు.అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడిన కుటుంబాలు ఇప్పటికీ అనేకం. ముఖ్యంగా ఇలాంటివి శివారు ప్రాంతాలైన హయత్‌నగర్,బోడుప్పల్,షామీర్‌పేట్ ప్రాంతాల్లో ఎక్కువగా వెలుస్తున్నాయి.వీకెండ్ పార్టీలు పేరుతో చాలామంది రిసార్ట్,ఫాంహౌజ్‌లకు వెళ్ళి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఇటీవల పేకాట ముఠాలు పెరిగిపోతున్నాయన్న సమాచారం అందుతుండటంతో వారిస్థావరాలపై పోలీసులు దాడులు చేసి అరెస్ట్ చేస్తున్నారు. పేకాట ఆడటంకానీ,నిర్వహించడం గానీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.అయినా కొంతమంది వ్యసపరుల్లో మార్పురావడం లేదు.

**ఇటీవల పోలీసులు దాడులు చేసిన పలు ప్రాంతాలు..**

- స్నేహితులు, పరిచయస్తులను ఆహ్వానించి మూడుముక్కలాట ఆడిస్తూ పోలీసులకు పట్టుబడిన సంఘన ఇటీవల సీతాఫల్‌మండిలో జరిగింది. సీతాఫల్ మండికి చెందిన పాలవ్యాపారి పేకాటకు బానిసగా మారిన ఇతను ఆర్థికంగా నష్టపోయి అప్పుల పాలయ్యాడు. వీటి నుండి బయటపడంటంతో పాటు తేలికగా డబ్బు సంపాదించడం కోసం తానే ఓపేకాట శిబిరాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నాడు. ఇందులో భాగంగా చిలకలగూడ ఎస్బీఎచ్ కాలనీలోని తన బంధువు ఇంట్లో ఓపోర్షన్ అద్దెకు తీసుకున్నాడు. తన సహచర పేకాటరాయుల్ల తోపాటు ఆసక్తి ఉన్నవారినీ ఇక్కడికి ఆహ్వానిస్తూ ఒక్కొక్కరినుండి రోజులు రూ.800 వసూలు చేస్తూ మూడు ముక్కలాట అడించేవాడు. దీనిపై సమాచారం అందుకునన నార్త్‌జోన్ పోలీసులు ఐదుగురు పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసి 25వేల నగదును స్వాధీనం చేసుకున్నారు.
- అలాగే మేడ్చల్ జవహార్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధమ్మాయిగూడలో పేకాట నిర్వహిస్తున్న స్థావరంపై ఎస్ఓటి పోలీసులు దాడులు చేశారు.కొత్త_గా నిర్మిస్తున్న ఓఇంట్లో పేకాట ఆడుతున్న 8మందిని అరెస్ట్ చేసి వారి వద్దనుండి 1,72,000లతో పాటు 8 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఇలా నగరంలోని నిత్యం ఏదో ఒక ప్రాంతంలో పేకాట ముఠాలు పట్టుబడుతూనే ఉన్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్యతరగతి కుంటుంబాలను చిదిమేస్తున్న పేకాటపై ఉక్కుపాదం మోపి క్లబ్బులు మూసివేయించినా కొందరు మాత్రం ఇండ్లను అద్దెకు తీసుకుని కొనసాగిస్తున్నారు.

## బేగంపేట హెచ్‌పీఎస్ అభివృద్ధికి ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయ సహకారాలను అందిస్తాం : మంత్రి తలసాని

బేగంపేట మే 20, ప్రభాతవార్త : బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూలు అభివృద్ధికి ప్రభుత్వ పరంగా అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తామని రాష్ట్ర పశుసంవర్ధక,మత్స్య,పాడిపరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. శనివారం డాక్టర్ అంబేద్కర్ తెలంగాణా రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్‌లో మున్సిపల్ పరిపాలనా శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ అర విండ్ కుమార్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి వాటికి కరుణ,ఉస్మానియా యూనివర్శిటీ వైస్ చాన్స్‌లర్ రవీందర్ యాదవ్, స్కూల్ ఎడ్యుకేషన్ కమీషనర్ దేవసేన,కలెక్టర్ అమయ్‌కుమార్, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్‌కుమార్, హైదరాబాద్ పబ్లిక్ స్కూలు బోర్డు కమిటీ వైస్ ఛైర్మన్ రఘురాంరెడ్డి,సభ్యులు ఫయాజ్‌ఖాన్, వినోద్‌లతో సమావేశం నిర్వహించారు.హైదరా బాద్ పబ్లిక్ స్కూలు అభివృద్ధికి సంబంధిం చి పలు అంశాలను మంత్రికి విన్న వించగా అన్ని విధాలుగా సహకరిస్తామని అన్నారు.హైదరాబాద్ నగరంలోనే కాకుండా తెలుగు రాష్ట్రాలలోనే ఈ స్కూలుకు ఎంతో గుర్తింపు ఉందని, అలాంటి స్కూలు మరింత అభివృద్ధి సాధించాల్సి న అవ సరం ఉందని మంత్రి అన్నారు.ఈ స్కూలులో చదువుకున్న వారిలో అనేక మంది ఐఏఎస్, ఐపీఎస్‌లుగా వివిధ ప్రభుత్వ శాఖలలో, రాజకీయ నాయకులుగా అనేక హోదాలలో ఎంతో ఉన్నత మైన స్థానంలో ఉన్నారని వివరించారు. స్కూలు అభివృద్ధికి ప్రభుత్వ పరంగా అవసరమైన సహకారం కోసం ప్రతి పాదనలను అందజేయాలని మంత్రి ఆదేశించారు.ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ స్కూలులో తమ పిల్లలను చేర్పిం చాలనే ఆలోచనతో అనేక మంఇ తల్లి దండ్రుల నుంచి అడ్మిషన్ల కోసం తీవ్రమైన ఒత్తిడులు ఉన్న నేపద్యంలో స్కూలు అభివృద్ధి జరగాల్సిన అవసరం ఉందని మంత్రికి వివరించగా తప్పని సరిగా హైదరాబాద్ పబ్లిక్ స్కూలు అభివృద్ధికి సహకరిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఆర్డీవో వసంత, ఇంచార్జి జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సచివాలయంలోని తన ఛాంబర్‌లో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి తలసాని

## 26 నుండి పద్మావతి గోదాదేవి శ్రీవారి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలు

సైఫాబాద్, మే 20 ప్రభాతవార్త: లిబర్టి వద్ద తిరుమల తిరుపతి దేవస్థానములచే (టిటిడి) నిర్మించబడిన కలియుగదైవం శ్రీపద్మావతి గోదాదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం 18వ వార్షిక బ్రహ్మోత్స వాలు ఈ నెల 26 నుంచి 31 వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని టిటిడి లోకల్ అడ్వయిజరి కమిటి తెలిపింది. ఈ మేరకు శనివారం దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటి అధ్యక్షుడు జి.వి.భాస్కర్‌రావు, ఉపాధ్యక్షులు వై.రవిప్రసాద్, కె.వెంకట్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, డిప్యూటి ఇవో రమేష్‌బాబు తదితరులు ఈ బ్రహ్మోత్స వాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. 26వ తేదీ సాయంత్రం 7 గంటలకు అంకురార్పణతో బ్రహ్మోత్స వాలు ప్రారంభమవుతాయని, 27 ఉదయం ధ్వజారోహాణం జరుగుతుందని అనంతరం శేష వాహా నంపై శ్రీపద్మావతి గోదాదేవి సమేత శ్రీవారి ఊరేగింపు జరుగుతుందని, సాయంత్రం 8 గంటలకు శ్రీహనుమంత వాహానంపై శ్రీవారి ఊరేగింపు ఉంటుందన్నారు. 28వ తేదీ ఉదయం సూర్యప్రభ వాహానంపై ఊరేగింపు, 10 గంటలకు స్నపన తిరుమంజనం, రాత్రి 8 గంటలకు చంద్రప్రభ వాహానంపై ఊరేగింపు, 29న గజ వాహానంపై శ్రీవారి ఊరేగింపు, 10 గంటలకు శాంతి కళ్యాణం, రాత్రి 8 గంటలకు గరుడవాహానంపై ఊరేగింపు, 30వ తేదీ ఉదయం రథోత్స వం, సాయంత్రం అశ్వవాహానంపై ఊరే గింపు, 31న ఉదయం మహాపూర్ణాహుతి, చక్రసాన్నం, సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం, 9 గంటలకు ధ్వజాపరోహాణం జరుగుతాయని వారు వివరించారు. పై కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవారి కృపకు పాత్రలు కావాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రతి రోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం అన్నప్రసాద వితరణ జరుగుతుందని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 150 కోట్ల రూపాయల ఖర్చుతో వివిధ దైవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని జి.వి.భాస్కర్‌రావు తెలిపారు.



బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జి.వి.భాస్కర్‌రావు, వై.రవిప్రసాద్, కె.వెంకట్‌రెడ్డి, రమేష్‌బాబా తదితరులు



మోహానకృష్ణ, జయసుధ, జయప్రద, పురందేశ్వరి



విక్టరీ వెంకటేష్, నందమూరి బాలక్రిష్ణ



చంద్రబాబు కోడలు బ్రహ్మాణి, ఆమె కుమారుడు

## ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు

హైదరాబాద్, మే 20 ప్రభాతవార్త : కెపిహెచ్‌బి కాలనీ-మూసాపేట ప్రాంతాల మధ్య ఉన్న కైత్లాపూర్ మైదానంలో ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నందమూరి బాలకృష్ణ, ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో హాజరయ్యారు.ఈ ఉత్స వాలకు ముఖ్యఅతిథిగా చంద్రబాబునాయుడు, గవర్నర్ బండారు దత్తాత్రేయ, సిపిఐ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, కేంద్ర మాజీ మంత్రి పురందేశ్వరి, భువనేశ్వరి, బ్రాహ్మిణి, వసుందర, సినీ ప్రముఖులు మురళీమోహన్, వెంకటేష్,అల్లు అరవింద్, అశ్వినీదత్, విజేంద్రప్రసాద్, జయప్రధ, ప్రభ, శ్రీలీల, అడవిశేషు, నాగచైతన్య, సిద్దు జొన్నలగడ్డ తదితరులు పాల్గొన్నారు.అలాగే ఎన్టీఆర్‌తో కలిసి పనిచేసిన ప్రముఖులు హాజరయ్యారు. ఎన్టీఆర్‌పై 'శక పురుషుడు' ప్రత్యేక సావనీర్‌ను ఆవిష్కరించారు. ఈ ఉత్స వాలకు జూనియర్ ఎన్టీఆర్ వస్తారని ప్రచారం జరిగింది. ఈ మేరకు ఉత్స వ కమిటీ మెట్రో పిల్లర్ల వెంట ఫ్లెక్సీలను కూడా ఏర్పాటు చేసింది. కానీ ఈ ఉత్స వాలకు జూనియర్ ఎన్టీఆర్ దూరంగా ఉండటం హాట్ టాపిక్‌గా మారింది.



# హైదరాబాద్ వార్త

# బాగా వాడేస్తున్నారు

ఏసీలు వాడకం పెరగడం.. నగరం అసలే కాంకీట్ మయం.. ఏటికేటికి నిర్మాణాలు పెరుగుతుండటంతో అభివృద్ధి పేరిట పచ్చధనం కనుమరుగవుతుంది. ఈనేపథ్యంలో ఉష్ణోగ్రత్తల పెరుగుదల కన్పిస్తుంది. చెట్ల సంఖ్య తగ్గడతో చల్లధనం కోసం కూలర్లు, ఏసీలు వాడితే తప్ప వేసవి వేడి నుంచి ఉపశమనం పొందే వాతావరణం లేదు. ఇవన్నీ కరెంట్ వాడకం పెరిగేం దుకు కారణమే. వినియోగదారులు పెరగడం, నగరం విస్తరించడం, ఏటా ఏసీలు వాడేవారి సంఖ్య వంటి కారణాలు విద్యుత్ డిమాండ్‌ను పెంచేస్తున్నాయి





- రికార్డు స్థాయిలో విద్యుత్ వినియోగం
- సూర్యుని ధాటికి విలవిల్లాడుతున్న నగరవాసులు
- గృహాలు, ఆఫీసుల్లో అధికంగా వాడకం
- ఇప్పటికే 80 ఎంయూలకు చేరిన విద్యుత్ వినియోగం

హైదరాబాద్, మే 20, ప్రభాతవార్త: భానుడి భగభగలతో గ్రేటర్ జోన్‌లో విద్యుత్ వినియోగం రికార్డు స్థాయిలో పెరుగుతంది. గ్రేటర్ జోన్ పరిధిలో గత నెలరోజులుగా విద్యుత్ వినియోగం 65 నుంచి 70 మిలియన్ యూనిట్లు (ఎంయూ)లకు ఉండగా అత్యధికంగా 80 మిలియన్ యూనిట్లకు చేరింది. గత వారం రోజుల్లో నమోదైన విద్యుత్ వినియోగాన్ని పరిశీలిస్తే ఈనెల 19న అత్యధికంగా 8న మిలియన్ యూనిట్లు నమోదుకాగా..18న 71.09, 17న 71.04, 16న 69.7 ఎంయూలుగా నమోదైంది. గత సంవత్స రం మేలో 65 ఎంయూలు నమోదైతే ఈసంవత్స రం ఏప్రిల్లోనే 65ఎంయూలు దాటింది. గత నెలతో పోలిస్తే ఉష్ణోగ్రత్తలు రికార్డు స్థాయిలో నమోదవువుండటంతో విద్యుత్ వినియోగం మరింత పెరుగుతందని తెలంగాణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టిఎస్ఎస్‌పీడీసీఎల్) అధికారులు తెలుపుతున్నారు. వినియోగం రికార్డు స్థాయిలో నమోదవుతున్న నేపథ్యంలో 220 సబ్ స్టేషన్‌ల పనితీరు, డిమాండ్, సప్లైలపై ప్రతిరోజూ ఉన్నతాధికారులు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అయితే మేచివరి వరకు వాతావారణం ఉష్ణోగ్రతలు ఇలానే ఉండవచ్చునని వాతవరణ అధికా రులు తెలుపుతున్న నేపథ్యంలో విద్యుత్ వినియోగం ఇంకా పెరిగే అవ కాశం ఉందని ట్రాన్స్ ఫార్మర్లపై లోడ్ పడకుండా పలు ప్రాంతాల్లో మొబైల్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు విద్యుత్ అధికారులు తెలుపుతున్నారు.

**గృహాలు కార్యాలయాల్లో పెరిగిన విద్యుత్ వాడకం**

డిమాండ్ ఏస్థాయిలో పెరిగిన సబ్‌స్టేషన్లలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఏజీకాలనీలోని స్కాడా భవనం నుంచి ఆప రేషన్ అధికారులు నిరంతరం సర్కిళ్ల వారీగా నమోదవుతున్న విద్యుత్ వినియోగంపై దృష్టి కేంద్రీకరించారు. హైదరాబాద్ సెంట్రల్ సౌత్, సైబర్ సిటీ, సికి ంద్రాబాద్, బంజారాహిల్స్, రంగారెడి ఈస్ట్, వెస్ట్,నార్త్ సర్కిళ్ల పరి ధిలో విద్యుత్ వినియోగం క్రమంగా పెరుగుతుంది. గ్రేటర్ జోన్‌లో సాధారణంగా 60-65 ఎంయూలు నమోదవు తుంది. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో గృహాలు ఆఫీసులు, ప్రైవేట్ కంపెనీల్లో ఏసీలు, కూలర్ల వినియోగం భారీగా పెరిగిందని అధికారులు చెబుతున్నారు. మధ్యాహ్నం ఒకటి నుంచి సాయంత్రం 5వరకు విద్యుత్ డిమాండ్ ఎక్కువగా నమోదవుతోందని ఆపరేషన్ అధికారులు పేర్కొంటున్నారు. నాలుగు రోజుల నుంచి మ్యాహ్నం వేళ్లలో 3500వేల మెగావాట్ల విద్యుత్ ఖర్చవుతుంది. ఉష్ణాగ్రత్తలు బట్టి వినియోగంలో మార్పు చోటు చేసుకుంటున్నాయని వినియోగం ఇలానే పెరిగితే అది నాలుగువేలు దాటే అవకాశం ఉందన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితుల్లో మరొకరు మృతి

### ఐదుకు చేరిన మృతుల సంఖ్య

నార్సింగి, మే 20 ప్రభాతవార్త : నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మరొకరు మృతి చెందారు. దీంతో మృతుల సంఖ్య ఐదుకు చేరింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నిజాంపేటకు చెందిన స్నేహితులు అర్షిత, అంకిత, నితిన్, అమృత్, ప్రసాద్, దివ్య, అర్జున్, ధనూష్, సుష్మిత, అఖిల, మౌనిక, ప్రదీప్‌లు ఇరుగు పొరుగు ఇళ్లల్లో ఉంటున్న స్నేహితులు. అందరూ కలిసి శుక్రవారం ఓ కారులో నగర శివారుల్లో ఉన్న ఓషియన్ పార్కులో సరదాగా గడిపేందుకు వెళ్లారు. గండిపేట మండల పరిధి లోని ఖానాపూర్‌లో అధిక వేగంతో కారును తోలి ముందున్న లారీనీ ఢీకొట్టారు. ఈ సంఘటనలో ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందగా, మరొకరు బ్రేయిన్ డెడ్ అయ్యారు. కారులోనే ఇరుక్కుపోయిన మిగితా వారిని పోలీసులు, స్థానికులు అతి కష్టంమ్మీద బయ టకు తీసి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిం చారు. తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న ప్రసాద్‌ను బతికించేందుకు వైద్యులు శతవిధాల ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. శనివారం అతను మృతి చెందాడు. మరో ఇద్దరి పరిస్థితి సైతం విషమంగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారి పోలీసులు పేర్కొన్నారు. సీటు బెల్టులు పెట్టుకొన్న వారు, బెలూన్లు రావడంతో మరికొంత మంది స్వల్ప గాయాలతో ప్రాణా పాయ స్థితి నుంచి బయట పడినట్లు పోలీసులు తెలిపారు. అతివేగమే ఈ ఘోర రోడ్డు ప్రమా దానికి కారణమని పోలీసులు తేల్చారు. ఈ మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మైనారిటీ బంధు ప్రవేశపెట్టాలి

**తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం**





ధర్నానుద్దేసించి ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ కోదండరాం

ధర్నాచౌక్, మే 20, ప్రభాతవార్త: మైనారిటీల అభివృద్ధికై మైనారిటీ బందును ప్రవేశపెట్టాలని తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం బందు ప్రవేశపెట్టి, అమలు చేయాలనే డిమాండ్‌తో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సంఘీభావం తెలిపిన అనంతరం కోదండరాం మాట్లాడుతూ అన్ని రంగాలలో ముస్లింలు వెనుకబడి ఉన్నారని, వారు అభివృద్ధి సాధించాలంటే వారికోసం ప్రత్యేక బందును ప్రకటించి, అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత ఫిరోజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## 2023 ఐపిఎల్ మ్యాచ్ నిర్వహణ భేష్

**రాచకొండ పోలీస్ కమిషనర్ డి.ఎస్ చౌహాన్**



రాచకొండ పోలిస్ కమిషనర్ డి.ఎస్ చౌహాన్‌కు జ్ఞాపికను అందిస్తున్న హైదరాబాద్ సన్‌రైజర్స్ ప్రతినిధి

నేరెడ్‌మెట్, మే 20 ప్రభాతవార్త: రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 2023 ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్‌లను ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విజయవంతంగా నిర్వహించినందుకు హైదరాబాద్ సన్‌రైజర్స్ ప్రతినిధి శనివారం రాచకొండ పోలీస్ కమీషనర్ డి.ఎస్ చౌహాన్‌ను నేరెడ్‌మెట్ వాయుపురి లోని రాచకొండ పోలీస్ కమీషనరేట్ కార్యాయంలో మర్యాపూర్వకంగా కలసి జ్ఞాపికను అందించారు. అనంతరం కమీషనర్ డి.ఎస్ చౌహాన్ మాట్లాడుతూ కమీషనరేట్ పరిధిలోని ఉప్పల్ స్టేడియంలో క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహిణ ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని తెలిపారు. అయినప్పటికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తమ అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. సివిల్, ట్రాఫిక్ తదితర విభాగాల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతగా నిర్వహించడం జరిగిందన్నారు. ప్రత్యేక నిఘా బృందాలు ద్వారా నకిలీ టికెట్లు అమ్మడానికి యత్నించిన వారిని పట్టుకొని వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. కట్టుదిట్టంగా భద్రత ఏర్పాట్లు చేసామన్నారు. అభిమానులు సైతం పోలీసులకు సహకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఓఎస్డీ మహేష్, శరవణన్, సన్‌రైజర్స్ అపరేషన్స్ జెమిని కిరణ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల జీవితం అనేది ఒక తీపి జ్ఞాపకం: సినీ హీరో రాణా దగ్గుబాటి



హెచ్‌పీఎస్ వేసవి శిబిరాల ముగింపు సమావేశంలో నిర్వహించిన పాల్గొన్న సినీ హీరో రాణా దగ్గుబాటి

బేగంపేట మే 20,ప్రభాతవార్త : బేగంపేట హైదరాబాద్ పబ్లిక్ సూ ్కలు ఎందరో మహాను భావులను అందించిందని సినీ హీరో రాణా దగ్గుబాటి అన్నారు.బేగంపేట లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూలు లో శనివారం నిర్వహించిన వేసవి శిబిరాల ముగింపు కార్యక్రమానికి రాణా దగ్గుబాటి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల జీవితం అనేది ఒక తీపి జ్ఞాపకమని అన్నారు.ఆ జ్ఞాపకాలు ఎప్పటికీ చెరిగిపోవన్నారు.ఒక నటుడిగా పాఠశాలకు హాజరూ విద్యార్థులతో కల్సి గడపడం తన చిన్న నాటి జ్ఞాపకాలను తిరిగి తన కళ్ల ముందు నిలిపిందన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో చిన్నారులు ఛెఫ్‌లుగా మారి వచ్చిన అతిథులకు వివిధ రుచులను అందించారు.రాణా వారితో కాసేపు సరదాగా గడిపారు. విద్యా ర్థులు సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న హైదరాబాద్ పబ్లిక్ స్కూలు సొసైటీ అధ్యక్షులు గుస్తీ జె నోరియా మాట్లాడుతూ నెల రోజుల పాటు పాఠశాలలో కొనసాగిన వేసవి శిబిరాలు సరదా జ్ఞాపకాలతో ముగిశాయన్నారు.విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలుగులోకి తీసుకు వచ్చేందుకు హెచ్‌పీఎస్ ఎంతో కృషి చేస్తుందన్నారు.తెనాలి రామకృష్ణ నృత్య రూపకం,విద్యార్థులు స్వయంగా రూపొందించిన లైవ్ ఫుడ్ కౌంటర్లు, కాలిగ్రఫీ కళాఖండాల ప్రదర్శన కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల అమృత చంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.



నగరంలో జరిగిన ఓ ఫ్యాషన్ షోలో పాల్గొన్న సినీ నటి సంయుక్త

## క్రీడాకారులు వారు ఎంచుకున్న క్రీడల్లో రాణించాలి

**తెలంగాణా రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ గజ్జెల నాగేష్**



వార్డు3 మడ్‌ఫోర్డ్ గ్రౌండ్‌లో వాకర్స్, క్రీడాకారులతో తెలంగాణా రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ గజ్జెల నాగేష్

బేగంపేట మే 20, ప్రభాతవార్త : క్రీడాకారులు వారు ఎంచుకున్న క్రీడల్లో రాణించాలని తెలంగాణా రాష్ట్ర బేవరేజెస్ కార్పోరేషన్ ఛైర్మన్ గజ్జెల నాగేష్ అన్నారు. శనివారం కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధి లోని వార్డు 3మడ్‌ఫోర్డ్ గ్రౌండ్స్‌లో వాకర్స్ మరియూ క్రీడాకారులతో గజ్జెల నాగేష్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారిని అడిగి సమస్యలు తెల్సుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు వారికి నచ్చిన క్రీడల్లో రాణించే దిశగా అడుగులు వేయడం అభినందనీయమన్నారు. అలాగే కంటోన్మెంట్ పరిధిలోని క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా రానున్న రోజుల్లో వారి కోసం వివిధ రకాలైన క్రీడల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇదే సమయంలో వారికి అవసరమైన క్రీడా సామాగ్రిని కూడా అందించనున్నట్లు ఆయన వెల్లడించారు. క్రీడాకారులకు అవసరమైన అన్ని సదుపాయాలతో పాటు కిట్లు కూడా అందించేందుకు కృషి చేస్తానని గజ్జెల నాగేష్ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు దిలీప్, రామ్, లోకేష్, మనీతేజ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రావుల సతీష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సాయన్న నిధుల నుంచి మంజూరైన పనులు చేపట్టాలి

**లాస్య నందిత**



జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కంటోన్మెంట్ బిఆర్ఎస్ నేతలు లాస్య నందిత తదితరులు

కంటోన్మెంట్, మే 20 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకరవ్గం దివంగత ఎమ్మెల్యే సాయన్న నిధుల నుంచి మోండా డివిజన్‌లోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి మంజూరైన నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టాలని కోరుతూ సాయన్న కూతుర్లు మాజీ కార్పోరేటర్ లాస్య నందిత, నివేదితలు శనివారం జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేసి పలు అంశాలపై చర్చించారు. రెజిమెంటల్ బజార్, రైల్ నిలయం అంబేద్కర్ నగర్, ఈస్ట్ మారేడ్‌పల్లి, టీచర్స్ కాలనీ, విజయ్‌పురి, షెనాయ్, ప్లేగ్రౌండ్‌లలో జరుగాల్సిన అభివృద్ధి పనులను తక్షణమే చేపట్టాలని విజ్ఞప్తి చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి మాజీ కో-ఆప్షన్ సభ్యుడు నరిసింహ్మా ముదిరాజ్, బిఆర్ఎస్ నేతలు పనస సంతోష్, సదానంద్ గౌడ్, దాసరి కర్ణకుమార్, అజయ్, కాశిరెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**టిటిఐ ఏసీపి శంకర్‌రాజు**

సంజీవరెడ్డి నగర్, మే 20, ప్రభాతవార్త : బేగంపేట ఐఐటి సిబ్బంది ఎస్ సిహెచ్ జ్యోతి, చక్రధర్ ప్రసాద్, చిరంజీవి ఆధ్వర్యంలో డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరీ సిబ్బందికి పవర్ పాయింట ప్రజెంటేషన్ ద్వారా అమీర్‌పేట్, ఎస్సార్‌నగర్ పోలీస్ స్టేషన్ లిమిట్స్‌లో రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా శనివారం టిటిఐ ఏసీపి జి.శంకర్‌రాజు ఆధ్వర్యంలో శనివారం ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేస్తూ, రాంగ్ రూట్‌లో పోవడం వల్ల ఆక్సిడెంట్స్ జరుగుతున్నాయని అన్నారు. దాని వల్ల వారి అమూల్యమైన ప్రాణాలు పోగొట్టుకొని, వారి యొక్క కుటుంబాలలో విషాధఛాయలు నెలకొంటున్నాయన్నారు. వాహనాలు అతివేగంతో నడపటం ఎప్పుడు ప్రమాదకరమేనని, రహదారులపై క్రమశిక్షనగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 100 మంది డాక్టర్ రెడ్డీస్ లాబ్ సెక్యూరిటీ సిబ్బందితో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాణ కల్పించారు. అనంతరం వారితో ప్రతిజ్ఞ చేయించారు.

## వీఆర్ఎల రెగ్యులరైజేషన్ క్యాబినెట్ ఆమోదం పట్ల హర్షం



గండిపేట తహసీల్దార్ రాజశేఖర్‌కు మిఠాయి తినిపించిన గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం సభ్యులు

నార్సింగి, మే 20 ప్రభాతవార్త : వీఆర్ఎల రెగ్గులరైజేషన్‌ను తెలంగాణ మంత్రివర్గ సమావేశం ఆమోదించడం పట్ల గండిపేట మండలం వీఆర్ఎలు హర్షం వ్యక్తం చేశారు. శనివారం గండిపేట మండల వీఆర్ఎల సంఘం సభ్యులంతా కలిసి తహసీల్దార్ రాజశేఖర్‌కు మిఠాయిలు తినిపించి, తమ ఆనందాన్ని పంచుకున్నారు. వీఆర్ఎలు అందరూ ఒకరికొకరు మిఠాయిలు పంచుకొని, ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు గట్టగోణి కుమార్, జీ.దేవేందర్‌లు మాట్లాడుతూ దశాబ్దాల పాటు ఎదిరి చూస్తున్నా సాధ్యం కాని మా చిరకాల కలను సీఎం కేసీఆర్ తీర్చడం మరువలేమని పేర్కొన్నారు. మా జీవితాంతం సీఎం కేసీఆర్ చేసిన మేలును గుర్తుంచుకుంటామని స్పష్టం చేశారు. ఏళ్ల కాలంగా మాకు అప్పగించిన పనులను నిబ్దతతో చేస్తూ, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా విధులు నిర్వహించామన్నారు. ఇన్నాళ్లకు మాకు మేలు జరిగే నిర్ణయంను సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఆమోదించడం పట్ల మేము, మా కుటుంబ సభ్యులమంతా సంతోషంను వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాజశ్రీ, కోశాధికారి పి.కృష్ణ, సభ్యులు జి.శ్రీరాములు, డి.నర్సిహ్మా, బి.శివ, జీ.శ్రీనివాస్, డి.నర్సిహ్మా, అచ్యుత్, లక్ష్మమ్మ, లక్షయ్య, మల్లేష్, అనిత, కృష్ణ, అడవయ్య, చక్రధర్, వెంకటయ్య, లక్ష్మణ్, యాదయ్య, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సంప్రదాయాలతో యువ నృత్యోత్సవం

**పద్మభూషణ్ డా. సరోజ వైద్యనాథన్**



సమ్మోహన ఎక్సలెన్సీ అవార్డుతో డా. కె.రత్నశ్రీని సత్కరిస్తున్న సరోజ వైద్యనాథన్ తదితర అతిథులు

నాంపల్లి, మే 20 ప్రభాతవార్త : భారతీయ శాస్త్రీయ సంప్రదాయలన్నింటినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చి రాబోయే కాలానికి మంచి కళాకారులైన యువతను తయారు చేయడానికే యువ నృత్యోత్సవాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని, తద్వారా యువకళాకారులకు అద్భుతమైన వేదికను అందించడం ప్రశంసనీయమని నిర్వాహకురాలు సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ ఛైర్‌పర్సన్ కిరణ్మయి బోనాలను ప్రముఖ నాట్య గురువు పద్మభూషణ్ డా. సరోజ వైద్యనాథన్ ఎంతగానో అభినందించారు. శనివారం రాత్రి పొట్టి శ్రీరామలు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో జ్యోతిప్రకాసనంచేసి యువనృత్యోత్సవాన్ని డా. సరోజ ప్రారంభించి ప్రముఖ లైటింగ్ నిపుణుడు సాయివెంకటేశ్వర్, ఫెస్టివల్ డైరెక్టర్ బి.ఆర్.విక్రమ్‌కుమార్‌లతో కలిసి హైదరాబాద్ నవాబుకాలంలో ఉన్న వివిధరకాల రత్నాల పేర్లతో ఏర్పాటు చేసిన నాట్యవజ్రక, నాట్య ముత్తిక వంటి పలు అవార్డులతో చిన్నారి కళాకారులను సత్కరించారు. అలాగే సమ్మోహన ఎక్సలెన్సీ 2023 అవార్డుతో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఎంతోమంది విద్యార్థులకు నృత్యరూపకాలను నేర్పిస్తున్న గురువు అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కె.రత్నశ్రీని ఘనంగా సత్కరించారు.

## మద్యం మత్తులో వ్యక్తిని హత్య చేసిన ఇద్దరు అరెస్టు



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఎసిపి వెంకట్‌రెడ్డి

దుండిగల్, మే 20 ప్రభాతవార్త: మద్యం మత్తులో జరిగిన చిన్న ఘర్షణ కారణంగా ఓ వ్యక్తిని అతికిరాతకంగా పొడిచి హత్య చేసిన 5గురు నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఏసీపీ వెంకట్‌రెడ్డి నిందితుల వివరాలు వెల్లడించారు. పోలీసులు వెల్ల డించిన వివరాల ప్రకారం మహ్మద్ మాజిద్‌ఖాన్(24), మహ్మముదాసర్ ఖాన్(22)లు ఇద్దరు మద్యానికి బానిసలు కాగా, మహ్మద్ మాజిద్ ఖాన్ ఇది వరకే ఓ హత్య కేసులో నేరస్తుడు. ఈనెల 7న దొమ్మర పోచంపల్లి కుడికుంట చెరువు వద్ద రోడ్డుపై మద్యం సేవిస్తుండడంతో అటుగా వెళ్తున్న దుండిగల్ గ్రామానికి చెందిన ఫైనాన్స్ వ్యాపారి వెంకటేష్‌గౌడ్(46) గమనించి రోడ్డుపై మద్యం సేవించరాదని మందలించాడు. దీంతో కోపోద్రిక్తులైన ఇద్దరు నిందితులు వెంకటేష్‌గౌడ్‌పై విచక్షణా రహితంగా కత్తితో పొడిచి పరారు కాగా వెంకటేష్‌గౌడ్ అక్కడికక్కడే మృతిచెందాడు. ప్రధాన నిందితుడి తండ్రి మహ్మద్ బాబాఖాన్(58), సహచరులు అసదుల్లా ఖాన్(25), రిజ్వాన్ అలీ(22)లు నిందితులను రక్షించేందుకు వారి బట్టలను కాల్చివేసి హత్యకు ఉపయోగించిన వస్తువులను దాచి పెట్టే ప్రయత్నం చేశారు. సంఘటన స్థలంలో లభించిన బీరు బాటిళ్ళు, చెప్పులు, కత్తి ఆధారంగా పోలీసులు దగ్గరలోని మద్యం దుకాణం సీసీ ఫుటేజ్‌ను పరిశీలించి నిందితులను గుర్తించారు. ప్రధాన నిందితులు, నిందితులకు సహకరించిన వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.



రాంగోపాల్‌పేట డివిజన్‌లో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్

## బస్తీల్లో సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**రాంగోపాల్‌పేట కార్పొరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్**

బేగంపేట మే 20, ప్రభాతవార్త : బస్తీలలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై ఆయా శాఖల అధికారులు వెంటనే స్పందించాలని రాంగోపాల్‌పేట కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్ అన్నారు. శనివారం రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలోని నల్లగుట్ట తదితర ప్రాంతాల్లో కార్పోరేటర్ పర్యటించారు. ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకు వచ్చారు. స్పందించిన కార్పోరేటర్ వెంటనే ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చీరె సత్యనారాయణ (శ్రీకాంత్) అధికారులు, మాదాసు శ్రీనివాస్, పులి మదన్, మహేష్, సాయి.జై కిరణ్, మనోజ్, అఫ్జల్, శివ, రఘు, అనంత శ్రీను, అశ్వని, హేతషా, నిర్మల, కిరణ్, అంజు, స్వప్న పాల్గొన్నారు.

## మల్లాపూర్ డివిజన్ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలి



నిధులు మంజూరు చేయాలని జెడ్‌సీకి వినతిపత్రాన్ని అందజేస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి

నాచారం, మే 20 ప్రభాతవార్త: మల్లాపూర్ డివిజన్ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ శనివారం కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఎల్‌బీనగర్ జోనల్ కమీషనర్ పంకజను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పైళ్ల ప్రవీణ్, నిమ్మల శ్రవణ్ రెడ్డి పాల్గొన్నారు. మల్లాపూర్ వార్డు కార్యాలయంలో ఆర్ఆర్ఆర్ సెంటర్‌ను ప్రారంభించిన పన్నాల స్థానిక ప్రజలు తమకు వద్దు అనుకునే రీసైక్లింగ్ ప్రక్రియ కోసం పనికి వచ్చే పాత వస్తువుల సేకరణ కోసం మల్లాపూర్ వార్డు కార్యాలయం ఏర్పాటు చేసిన ఆర్ఆర్ఆర్ సెంటర్‌ను కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ప్రారంభించారు. ప్లాస్టిక్ వస్తువులు, పాత పుస్తకాలు, పేపర్లు, దుస్తువులు, పరుపులు, ఎలక్ట్రిక్ వస్తువులు, పాదరక్షలు వంటి పాత వస్తువులను అందజేయాలని కార్పోరేటర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శీలం ప్రవీన్, సానిటేషన్ ఎస్ఎఫ్ఏ లక్ష్మి, గోవర్ధన్ రెడ్డి, జవాన్ ప్రభాకర్, సఫాయి కార్మికులు, రాంకీ సిబ్బంది పాల్గొన్నారు.

## సీవరేజ్ లైన్ల పనులను వేగంగా పూర్తి చేయించండి : మర్రి

బేగంపేట మే 20, ప్రభాతవార్త : సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో చేపట్టిన సీవరేజ్ పైప్‌లైన్ల పనులు వేగంగా పూర్తయ్యేలా చూడాలని మాజీ మంత్రి బీజేపీ నేత మర్రి శశిధరరెడ్డి వాటర్ వర్క్స్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ బాబును కల్సి విజ్ఞప్తి చేసారు. శనివారం శ్రీధర్ బాబును కల్సిన మర్రి శశిధరరెడ్డి సనత్‌నగర్‌లో గతంలో 5 కోట్ల వ్యయంతో చేపట్టిన పనులలో కొంత పని అసంపూర్తిగా మిగిలి పోయిందన్నారు. అది పూర్తయితే సనత్‌నగర్, అమీర్‌పేట డివిజన్లతో పాటు జూబ్లీహిల్స్ ప్రాం తాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని మర్రి వివరించారు. మోండా, రాంగోపాల్‌పేట డివిజన్ల లో అండర్ గ్రౌండ్ లో తాగునీరు కలుషితం కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మర్రి వెంట బీజేపీ నాయకులు షేక్ గౌస్, వి.దయానంద రావు, అంబాల ఈశ్వర్‌బాబు, సురేందర్‌రెడ్డి, ఆకుల మహేష్, హృసికేశవ తదితరులు పాల్గొన్నారు.

## అంబర్‌పేటలో 43 కోట్ల కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణి

**ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్**



అంబర్‌పేటలో కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, మే 20 ప్రభాతవార్త : అంబర్‌పేట నియోజకవర్గంలో ఇప్పటి వరకు 43 కోట్ల కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణి చేసినట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. శనివారం అంబర్‌పేట ఆలీకేఫ్ చౌరస్తాలోని ఎస్ఆర్‌జి ఫంక్షన్‌హాల్‌లో 79 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1,00,116లు చొప్పున రూ. 79,09,164ల కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెండ్లి తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాన్ని తీసుకొచ్చారని చెప్పారు. నేడు ఎంతో మంది నిరుపేదలు ఈ పథకం ద్వారా లబ్ధిపొందుతున్నారని చెప్పారు. పేదింటి పెండ్లికి బిఆర్ఎస్ ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందని అన్నారు. అంబర్‌పేట నియోజకవర్గంలో ఇప్పటి వరకు 4,300 మందికి కళ్యాణలక్ష్మీ,, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కులం, మతాలకు అతీతంగా పేద కుటుంబాలకు ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. అర్హులైన వారు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## మున్నూర్ కాపు కులస్తులు అన్నిరంగాల్లో రాణించాలి



రాజ్యసభ సభ్యులు రవిచంద్రకు బొకె అందచేస్తున్న మున్నూర్ కాపు సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఆర్వీమహేందర్ కుమార్

అఫ్జల్‌గంజ్, మే 20 ప్రభాతవార్త: మున్నూర్ కాపు కులస్తులు విద్య, వైద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజ్యసభ సభ్యులు రవిచంద్ర అన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ మున్నూర్ కాపు సంఘం పటేల్ అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు, ఉద్యమనేత ఆర్వీమహేందర్‌కుమార్ రాజ్యసభ సభ్యులు రవిచంద్రను శాలువ కప్పి బొకె అందచేశారు.

### మంచుకొండ పుష్పావతి సంస్మరణ సభ

చిక్కడపల్లి, మే 20 ప్రభాతవార్త: ప్రముఖ సంఘసేవకురాలు మంచుకొండ పుష్పావతి ప్రథమవర్ధంతి సందర్భంగా 'మధురస్మృతులు' పేరుతో సినీ సంగీత విభావరి కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో జాతీయ వాయిద్య కళాకారుల సంఘం అధినేత ఎల్‌వి.చెన్నారావు ఆధ్వర్యంలో జరిగింది.

## బోర్డు అధికారులు సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి : మర్రి రాజశేఖర్ రెడ్డి



కంటోన్మెంట్ సిఈఓ మధుకర్ నాయక్‌ను కలిసిన మర్రి రాజశేఖర్ రెడ్డి

కంటోన్మెంట్, మే 20 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 3వ వార్డులోని వివిధ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ శనివారం బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రిరాజశేఖర్ రెడ్డి బోర్డు సిఈఓ మధుకర్ నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వార్డులో నెలకొన్న వీధి దీపాలు, బోర్‌వెల్స్, మంచినీరు, ఉద్యాన వనం వంటి సమస్యల పరిష్కారంపై తగు చర్యలు తీసుకోవాలని ఆయన దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, ప్రభాకర్, సాయి, కనకయ్య పాల్గొన్నారు.

## ముదిరాజులను ఐక్యం చేస్తూ హక్కుల సాధన కోసం శక్తివంచన లేకుండా కృషి



తెలంగాణ రాష్ట్ర ముదిరాజు మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా ఇన్‌దోల నర్సింగరావు ముదిరాజును నియమిస్తూ నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ ముదిరాజ్

యూసుఫ్‌గూడ, మే 20, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులను ఐక్యం చేస్తూ హక్కుల సాధన కోసం శక్తివంచన లేకుండా కృషిచేయాలని తెలంగాణ ముదిరాజు మహాసభ అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రకాష్ ముదిరాజ్ అన్నారు. శనివారం వెంగళరావునగర్‌కు చెందిన ఇన్‌దోల నర్సింగరావు ముదిరాజును తెలంగాణ ముదిరాజు మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముదిరాజు మహాసభ తరపున ముదిరాజులు జాతిని ఐక్యం చేస్తూ జిల్లాల కమీటీలను జిల్లా అనుబంధ విభాగాలను ఏకం చేస్తూ ముదిరాజుల అభ్యున్నతికి పురోగతికి సంక్షేమానికి సామాజిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక రంగాలలో పురోగాభివృద్ధికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ముదిరాజు మహాసభ నిర్దేశించున్న లక్ష్యాలను నెరవేర్చుటలో తెలంగాణ ముదిరాజు మహాసభ నాయకత్వంలో కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా రాష్ట్ర కార్యదర్శిగా నియమించబడ్డ ఈ.నర్సింగరావు ముదిరాజు మాట్లాడుతూ తాను చేసిన సేవలను గుర్తించి తనకు ఈ అవకాశం ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని రాబోయే రోజుల్లో ముదిరాజ్ మహాసభ తరపున కార్యక్రమాలను మరింత విజయవంతం చేస్తామని పేర్కొన్నారు. ఈసందర్భంగా తనకు ఈపదవి ఇచ్చినందుకు రాజ్యసభ సభ్యులు కె.కేశవరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం ప్రధానకార్యదర్శి శ్రీనుముదిరాజ్, ఉపాధ్యక్షులు బల్లసత్తయ్య ముదిరాజ్, ఎమ్ యాదగిరి ముదిరాజ్, యూత్ ప్రధానకార్యదర్శి జగన్ ముదిరాజ్, యూత్ కోఆర్డినేటర్ బొప్ప శ్రీనువాస్ ముదిరాజు, హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు శారద ముదిరాజ్, ప్రధానకార్యదర్శి మంజుల ముదిరాజ్, చంద్ర శేఖర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా స్వచ్ఛందంగా పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

**బండ్లగూడ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్**



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో చెత్తను పారతో తొలగిస్తున్న మేయర్ బి.మహేందర్‌గౌడ్

నార్సింగి, మే 20 ప్రభాతవార్త : ప్రజలంతా స్వచ్ఛందంగా పరిసరాల పరిశుభ్రతను పాటించాలని బండ్లగూడ జాగీర్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని డి.డి కాలనీలో ఆయన పార పట్టుకొని రోడ్ల పక్కనే ఉన్న చెత్తను ఎత్తారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే ఏ కార్యక్రమమైనా విజయవంతం అవుతుందన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ నాయకత్వంలో వేగంగా బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలు మా దృష్టికి తీసుకువచ్చిన ప్రతీ సమస్యను వెంటనే పరిష్కరిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రజలు తమ ఇళ్లు, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నీరు, చెత్త నిలువ ఉండకుండా జాగ్రత్త పడాలని, ఇవి రెండు నిలువ ఉన్న ప్రాంతాలలోనే దోమలు, ఈగలు వృద్ధి చెంది అంటు వ్యాధులను వ్యాపింపచేస్తాయన్నారు. ఇళ్లలోని చెత్తను ఎత్తి రోడ్లపై వేయవద్దని, రోజూ ఇళ్ల ముందుకు వచ్చే చెత్త ఆటోలలోనే చెత్తను వేయాలని సూచించారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తను మున్సిపల్ సిబ్బంది నిత్యం తొలగిస్తూనే ఉన్నారని వివరించారు. ప్రజల ఆరోగ్యంను దృష్టిలో ఉంచుకొని వారం రోజుల పాటు శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహిస్తున్నామని, ప్రజలంతా దీనిలో భాగస్వాములు కావాలని మేయర్ మహేందర్‌గౌడ్ పిలుపునిచ్చారు. నాలాలు, సామూహిక మరుగుదొడ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో శుభ్రం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ శానిటరీ అధికారి నరేష్, కాలనీ వాసులు సుదర్శన్, గోవర్ధన్, గోపాల్, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు



కమర్షియల్ ట్యాక్స్ కమిషనర్ నీతూ ప్రసాద్‌ను కలిసి బొకె అందచేస్తున్న టిఎన్‌జిఓ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ

గన్‌ఫౌండ్రి, మే 20 ప్రభాతవార్త: కమర్షియల్ ట్యాక్స్ శాఖలో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకుగాను ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆ శాఖ కమీషనర్ నీతూప్రసాద్‌కు విన్నవించినట్లు హైదరాబాద్ జిల్లా నాన్‌గజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ అన్నారు. ఈమేరకు కమర్షియల్ ట్యాక్స్ కమీషనర్ నీతూ ప్రసాద్‌ను కలిసి బొకె అందచేశారు. ఈసందర్భంగా ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. అందుకు ఆమె సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. ఉద్యోగుల సమస్యలను త్వరలోనే పరిష్కరిసాని హామి ఇచ్చినట్లు తెలిపారు. ఈనెల చివరి వారంలో తలపెట్టిన మెగా క్యాన్సర్ క్యాంపుకు రావాలని విన్నవించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా సభ్యులు బి.శంకర్, ఈఎస్ఐ రాజ్‌కుమార్, కమర్షియల్‌ట్యాక్స్ యూనిట్ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ప్రత్యేక ప్రోత్సాహం : కార్పొరేటర్ శంకర్‌యాదవ్



యువ క్రీడాకారులతో కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్

బేగంబజార్, మే 20 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం క్రీడాకారులకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తుందని బేగంబజార్ కార్పొరేటర్ గొంటి శంకర్‌యాదవ్ అన్నారు. ఖేలో భారత్-జీతో భాగ్యనగర్ స్పూర్తితో ఇటివల బిజెపి ఆద్వర్యంలో వివిధ క్రీడాకారులకు పోటిలను నిర్వహించడం జరిగిందన్నారు. శనివారం వివేకవర్దనీ గ్రౌండ్‌లో యువ క్రీడాకారులకు శంకర్ యాదవ్ టిషర్టులను అందచేశారు.

## పాదచారులకు మజ్జికా పంపిణీ

బేగంబజార్, మే 20 ప్రభాతవార్త: మండుతున్న ఎండలకు ఉపశమనం కలిగే విధంగా పాదాచారులకు తెలంగాణ భజరంగ్ సేనా ఆద్వర్యంలో కోఠి ఆంధ్రభ్యాంకు చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన వేధిక వద్ద ఉచితంగా మజ్జిగా అందచేశారు.

## సంస్కృతిరత్న ధర్మారావు



ధర్మారావును సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, మే 20 ప్రభాతవార్త: సంస్కృతిరత్నగా, అంతర్జాతీయ సినీ సాంస్కృతిక రంగానికి విశేషంగా కృషి చేస్తున్న వ్యక్తి డాక్టర్ కె.ధర్మారావు అని వక్తలు పేర్కొన్నారు. చలనచిత్ర నిర్మాతల మండలి ప్రాంగణంలో తెలుగు సినీ నిర్మాత, నట, విశ్వవ్యాప్త సినీ అవార్డు సంస్థ ముఖ్యులు అమెరికా పర్యటన సందర్భంగా ఘనంగా సత్కరించి అభినందించే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు, వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు, శతాధిక చిత్ర నిర్మాత, నిర్మాతల మండలి కోశాధికారి టి.రామ సత్యనారాయణ తదితరులు పాల్గొని సత్కరించారు.

## నిరుపయోగంగా ఉన్న వస్తువులను ఆర్ఆర్ఆర్ సెంటర్లలో అందజేయాలి

**కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్**



ఆర్ఆర్ఆర్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

తార్నాక, మే 20 ప్రభాత వార్త: పర్యావరణ పరిరక్షణ కోసం తమ తమ ఇండ్లలో నిరుపయోగంగా ఉన్న వస్తువులను ఆర్ఆర్ఆర్ సెంటర్లలో అందజేయాలని చిల్కానగర్ కార్పోరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు డివిజన్‌లో జీహెచ్ఎంసీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్ఆర్ఆర్ సెంటర్‌ను శనివారం కార్పోరేటర్ సిబ్బందితో కలిసి ప్రారంభించారు. నిరుపయోగంగా ఉన్న వస్తువులను రియూస్ రెడ్యూస్ రీసైకిల్ విధానాల ద్వార వీటిని ఉపయోగించడం ప్రభుత్వ ఉద్దేశం అని కార్పోరేటర్ పేర్కొన్నారు. తమ తమ ఇండ్లలో నిరుపయోగంగా ఉన్న ప్లాస్టిక్ వస్తువులు, పేపర్లు, చెప్పులు, షూస్, బట్టలు, పుస్తకాలు, పేపర్లను ఆర్ఆర్ఆర్ సెంటర్లలో అందజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీన్ ముదిరాజ్, ఉప్పల్ సర్కిల్ హెల్త్ అండ్ శానిటేషన్ విభాగం అధికారిని చందన, సుదర్శన్‌తో పాటు వెల్ఫేర్ అసోషియేషన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మూగనోము పట్టిన లిఫ్ట్



సర్కిల్ కార్యాలయంలో పనిచేయని లిఫ్ట్

ఎల్.బి.నగర్, మే 20 ప్రభాత వార్త : లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటుచేసిన లిఫ్ట్ మూగనోము పట్టింది. ఇంజనీరింగ్ విభాగం అధికారుల నిర్లక్ష్యానికి మూగనోముపట్టిన లిఫ్ట్ నిదర్శనం. ఎల్బీనగర్, హయత్‌నగర్, సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయాలకు సంబంధించి ఏర్పాటు చేసిన లిఫ్టు గత 20 రోజులుగా సాంకేతికపరమైన సమస్యతో పనిచేయడం లేదు. సాంకేతిక పరమైన సమస్యతో లిఫ్ట్ పనిచేయకపోవడంతో దాన్ని బాగు చేయించాలనే ధ్యాస కూడా లేకపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనం. లిఫ్టు పనిచేయడం లేదని ప్రతిరోజు చూస్తున్న అధికారులు దాన్ని బాగు చేయించాలనే ధ్యాస లేకపోవడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో వివిధ పనుల కోసం సర్కిల్ కార్యాలయాలకు వచ్చేవారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అసలే వేసవి మండుటెండలో పనుల కోసం కార్యాలయానికి వస్తే రెండవ అంతస్తులో ఉండే హయాత్‌నగర్, మొదటి అంతస్తులో ఉండే ఎల్బీనగర్ సర్కిల్ కార్యాలయాలకు వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. అయితే ఈ లిఫ్టు ఏర్పాటు చేసినప్పటి నుంచి అనేకసార్లు సాంకేతికపరమైన సమస్యలు తలెత్తి పనిచేయకుండా పోయింది. లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన లిఫ్టు ఎందుకు మొరాయిస్తుందో అధికారులకే తెలియాలని పలువురు అధికారుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాము జిహెచ్ఎంసికి వివిధ రకాల పనులు చెల్లిస్తే అధికారులు నిర్లక్ష్య ధోరణి వహిస్తూ పనికిమాలిన లిఫ్టును ఏర్పాటు చేశారని సంబంధిత అధికారుల తీరు పట్ల మండిపడుతున్నారు. లక్షలు వెచ్చించి ఏర్పాటుచేసిన లిఫ్ట్ కోసం ప్రజాధనాన్ని లక్షలు ఖర్చు చేసిన అధికారులకు లిఫ్టును బాగు చేయించాలని ఆలోచన ఎందుకు రావడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. కార్యాలయానికి మండుటెండలో వచ్చే వారి సంగతి పక్కనపడితే మహిళలు, వృద్ధులు పై అంతస్తులకు వెళ్లాలంటే అవస్థలు పడాల్సిన దుర్భర పరిస్థితి నెలకొంది. కాగా సర్కిల్ కార్యాలయంలో ఓ అధికారికి ఇటీవలే మోకాళ్ళ ఆపరేషన్ కూడా జరిగింది. ఆ అధికారి కూడా లిఫ్ట్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముగ్గురు ఉప కమిషనర్లు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఉన్నప్పటికీ లిఫ్ట్ బాగు చేయించాలనే శ్రద్ధ ఎందుకు లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై ఇంజనీరింగ్ అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్లిన స్పందించడం లేదని వెంటనే లిఫ్టును బాగు చేయించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## లక్షలు వెచ్చించిన ఉపయోగంలో లేదు

## కార్యాలయానికి వచ్చేవారికి తప్పని తిప్పలు

## సమస్యను పట్టించుకోని అధికారులు

# ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నాం: సుధీర్‌రెడ్డి

## సమస్యలను పరిష్కరించి వీరన్నగుట్టను ఆదర్శంగా తీర్చిదిద్దుతా: బస్తీనిద్రలో ఎమ్మెల్యే



సమస్యల పరిష్కారంపై అధికారులకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే

హయత్‌నగర్, మే 20 ప్రభాతవార్త: నియోజకవర్గంలోని ప్రజల సంక్షేమం, భద్రత, అభివృద్ధి ద్యేయంగా పనిచేస్తున్నామని... ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. బస్తీనిద్రలో భాగంగా ఎమ్మెల్యే శనివారం ఉదయం 6 గంటల నుంచి మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వీరన్నగుట్టలో అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బస్తీవాసులు ఆయనకు డ్రైనేజీ, తాగునీరు, రోడ్లు, వీధిదీపాల సమస్యలను వివరించారు. బస్తీలో రోడ్లు ఎగుడు దిగుడుగా ఉండడంతో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు అవరోధంగా మారిందని తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ... ప్రధాన సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బస్తీవాసుల సమస్యలను తెలుసుకోవడంలో భాగంగానే బస్తీనిద్ర కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు వివరించారు. బస్తీ బాతాఖానీ కార్యక్రమాన్ని షిర్డీసాయినగర్ నుంచి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. వీరన్నగుట్ట వీరుల గుట్ట... ఇక్కడి నుంచి ప్రారంభించిన కార్యక్రమం తప్పకుండా విజయవంతం అవుతుందని అశాభావం వ్యక్తం చేశారు. వీరన్నగుట్టలో 560 కుటుంబాలు, 2వేల జనాభా ఉందని బస్తీలో ఇప్పటి వరకు 5 కోట్ల రూపాయల పనులు పూర్తిచేసినట్లు తెలిపారు. ఒక్కో కుటుంబానికి సుమారుగా 90 వేల రూపాయలు ఖర్చు చేసినట్లు వివరించారు. 2 కోట్ల రూపాయలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, 96 లక్షల రూపాయలతో వాటర్‌పైప్‌లైన్, 57లక్షలరూపాయలతో బస్తీ దవాఖానా ఏర్పాటు చేశామన్నారు. 44 లక్షల రూపాయలతో సీతారామాంజనేయస్వామి ఆలయం నుంచి ఆకాశ్‌నగర్ వరకు సీసీరోడ్డు, 10 లక్షల రూపాయలతో బస్తీ కమ్యూనిటీ హాలు నిర్మించినట్లు వివరించారు. జీవోనెంబురు 58, 59ల ద్వారా మొదటిసారి 163 పట్టాలు, రెండోసారి 70 పట్టాలను ఇప్పించినట్లు తెలిపారు. వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు ఫించన్లు, నిరుపేదలకు రేషన్‌కార్డులు, అనారోగ్యం పాలైన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సాహాయం, కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ పథకాలను అర్హులకు వర్తింపచేశామన్నారు. వరదల్లో నష్టపోయిన 95 శాతం మందికి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించామన్నారు. కాలనీలో మౌళిక వసతుల కల్పనకు అవసరమైన నిధులను కేటాయించి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ముఖ్యంగా నూతన డ్రైన్స్ ఏర్పాటుతో పాటు మరో ట్రంక్‌లైన్‌ను పూర్తిచేస్తామన్నారు. చిన్నారుల కోసం ప్లేగ్రౌండ్‌ను సైతం ఏర్పాటు చేస్తామని వివరించారు. తాను మాటల మనిషిని కాదని... చేతల మనిషినన్నారు. బస్తీలో ప్రతి సమస్యను పరిష్కరించి బస్తీని ఆదర్శంగా తీర్చి దిద్దుతానని హామీనిచ్చారు. శనివారం ఉదయం అల్పాహారం మొదలుకుని ఆదివారం ఉదయం 6గంటలవరకు బస్తీలో తిరిగి అక్కడే రాత్రి బస కొనసాగించారు. కార్యక్రబంలో ఎల్.బి.నగర్ జోనల్ కమిషనర్ పంకజ, హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మారుతీ దివాకర్, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, నాయకులు ఈశ్వరమ్మయాదవ్, జక్కిడి మల్లారెడ్డి, కొసనం ధనలక్ష్మివెంకట్‌రెడ్డి, జక్కిడి రఘువీర్‌రెడ్డి, కె.కె.ఎల్.గౌడ్, జగదీష్ యాదవ్, ఆనంద్‌యాదవ్ పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎర్ర జెండా మళ్ళీ ఎగరాలి : జాన్‌వెస్లీ

తుర్కయంజాల్, మే 20 ప్రభాతవార్త : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎర్రజెండా మళ్లీ ఎగరాలని పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం తుర్కయంజాల్‌లోని రొక్కం సత్తిరెడ్డి గార్డెన్స్‌లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు డి.కిషన్ అధ్యక్షతన పెద్ద అంబర్‌పేట, తుర్కయంజాల్ మున్సిపాలిటీల సిపిఎం పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాన్ వెస్లీ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మళ్లీ సిపిఎం పార్టీకి పూర్వం తీసుకురావాలని, పట్నం గడ్డమీద ఎర్రజెండాను రెపరెపలాడించాలని అందుకోసం పార్టీ సభ్యులు, ప్రజాసంఘాల బాధ్యులు, కార్యకర్తలు గ్రామ గ్రామాన ప్రజా సమస్యలపై ఉధృత పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కన్వీనర్ పగడాల యాదయ్య, సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ రాజు ఎం చంద్రమోహన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఏర్పుల నరసింహ గోరింకల నరసింహ కే.అరుణ్‌కుమార్, ఆలేటి ఆటం, కే.శారద, ఎం.సత్యనారాయణ, శంకరయ్య, ప్రకాష్‌కరత్, వెంకటకృష్ణ, ఆశీర్వాదం, యాదయ్య, రోజారాణి, రత్నమ్మ, సంతు, మధు, శ్రీధర్, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## చిలుకానగర్ డివిజన్‌లో నిర్విరామంగా అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే భేతి



పైపులైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భేతి, కార్పోరేటర్ బన్నాల

నాచారం, మే 20 ప్రభాతవార్త : చిల్కానగర్ డివిజన్‌లో నిర్విరామంగా అభివృద్ది పనులు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డి, కార్పోరేటర్ బన్నాల గీతప్రవీణ్‌ముదిరాజ్ పేర్కొన్నారు. బీరప్పగడ్డ, న్యూ ప్రశాంత్‌నగర్ లలో ఫేజ్ 2ద్వార మంజూరైన మంచినీటి పైపులైన్ పనులకు ఎమ్మెల్యే భేతి కార్పోరేటర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అదేవిదంగా సీతారామ కాలనీలో రూ.18లక్షల వ్యయంతో ఓపెన్‌జిమ్ పనులకు భూమి పూజా చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వాటర్ పొల్యూషన్ ఉన్న హాట్ స్పాట్‌లను గుర్తించి నూతన పైపులైన్ల ద్వార కాలుష్యాన్ని నివారించేందుకు పైపులైన్లను వేయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాగేందర్, ఏఈలు రాజ్‌కుమార్, సత్యనారాయణ, వర్క్ ఇన్‌స్పెక్టర్ కేదార్, శేఖర్, నాయకులు బన్నాల ప్రవీణ్‌ముదిరాజ్, బజార్ జగన్, ఏదుల కొండల్‌రెడ్డి, నర్సింగ్‌రావు, కోకొండ జగన్, బింగి శ్రీనివాస్, గరికేయ్ సుధాకర్, రామానుజన్, అశోక్ చారి, ఎండీ షఫి, అనీఫ్, గౌస్, సుందర్, జి.రమేష్, సరిత, లక్ష్మీతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకుడు బిక్షపతి ఆకస్మిక మృతి

సరూర్‌నగర్ 20 ప్రభాతవార్త: బాలాపూర్ మండలంలోని మీర్‌పేట్ గ్రామానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు, భాగ్యనగర్ సొసైటీ మాజీ డైరెక్టర్ దాసరి బిక్షపతి (62)ఆకస్మిక మృతి చెందారు. కొన్ని రోజుల క్రితం అస్వస్థతతో హస్తినాపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరిన ఆయన చికిత్స పొందుతూ శు క్రవారం సాయంత్రం హఠాత్తుగా మృతి చెందడంతో మీర్‌పేట్ పాత గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. దాదాపు 40 సంవత్సరాలకు పైగా రాజకీయాల్లో ఉండి టిడిపిలో మంచి గుర్తింపు పొందారు. ఆ తర్వాత రాష్ట్రం ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్‌లో చేరారు. దళితుల్లో విద్యావంతునిగా గుర్తింపు పొంది అందరితో కలుపుగోలుగా ఉండే బిక్షపతి బహుజన ఐక్య వేదిక నాయకునిగా సేవలు అందించారు. ఆయన మృతి పట్ల వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు సంతాపం వ్యక్తం చేసి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. బిక్షపతి అంత్యక్రియలు మీర్‌పేట్ రాఘవనగర్ కాలనీ సమీపంలోని స్మశానవాటికలో జరిగాయి.

## ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయం : కార్పొరేటర్ బద్దం



ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఎల్.బి.నగర్, మే 20 ప్రభాతవార్త : ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు సేవ చేయడం అభినందనీయమని గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. గడ్డిఅన్నారం డివిజన్ పిఅండ్‌టి కాలనీ సంక్షేమ సంఘం, లయన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కొత్తపేట సంయుక్తంగా ఎంఎన్‌జే రీజినల్ క్యాన్సర్ సెంటర్ హైదరాబాద్ సహకారంతో కాలనీ వాసులకు ఉచిత క్యాన్సర్ చెకప్ అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద ప్రజలకు ఉచితంగా ఆరోగ్య శిబిరాలు నిర్వహించి వారి ఆరోగ్య పరిరక్షణ కోసం కృషి చేయడం సంతోషకరమన్నారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గడ్డిఅన్నారం అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తూ అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కొత్తపేట అధ్యక్షులు లయన్ డాక్టర్ బి.విజయరంగ మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ద్వారా మరిన్ని ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ అవసరమున్న చోట సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఅండ్‌టి కాలనీ అధ్యక్షులు అశోక్‌కుమార్, కాలనీ సభ్యులు శ్రీధర్, సత్యమూర్తి, శేఖర్, పొలిటికల్ అనలిస్ట్ కొట్టం జంగయ్యయాదవ్, సైకం రేణుకరెడ్డి, పద్మావతి పాల్గొన్నారు.

## ఆటిజం వ్యాధి కాదు మానసిక రుగ్మత



విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న దృశ్యం

మలక్‌పేట, మే 20 ప్రభాతవార్త: ఆటిజం వ్యాధి కాదు మానసిక రుగ్మత అని సైకాలజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎం.ఎ. కరీం పేర్కొన్నారు. సికింద్రాబాద్‌లోని స్వీకార్ అకాడమీ ఆఫ్ రిహాబిలిటేషన్ సైన్సెస్ వారు ఆటిజంమీద నిర్వహించిన పోటీలలో దిల్‌సుక్‌నగర్‌లోని అనిబిసెంట్ మహిళా కళాశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలలో మానసిక ఎదుగుదల సమస్యలను, మానసిక లోపాలను ప్రారంభ దశలోనే గుర్తించి ఆటిజం నిర్ధారణ ప్రక్రియ ద్వారా చికిత్స అవసరమన్నారు. స్వీకార్ అకాడమీ ఆఫ్ ఆఫ్ రిహాబిలిటేషన్ సైన్సెస్ ప్రిన్సిపల్ డాక్టర్ బాబు పోస్టర్ ప్రజంటేషన్‌లో విజేతలైన యువ సైకాలజిస్ట్‌లకు బహుమతులను అందజేశారు. పోటీలలో బహుమతులు సాధించిన అనిబిసెంట్ మహిళా కళాశాల సైకాలజీ విభాగం విద్యార్థులు శివాణి, సాహితి, మేఘనలతోపాటు సైకాలజీ లెక్చరర్ యశోదను అనిబిసెంట్ కళాశాల సెక్రటరీ డాక్టర్ శ్యాంసుందర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ దయాకర్‌రెడ్డి అభినందించారు.

## మూసిలో అక్రమ నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు : తహసీల్దార్



అక్రమ నిర్మాణాలను తొలగింప చేస్తున్న తహసిల్దార్ గౌతమ్‌కుమార్

ఎల్.బి.నగర్, మే 20 ప్రభాతవార్త : మూసీని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఉప్పల్ తహసిల్దార్ గౌతంకుమార్ హెచ్చరించారు. శనివారం మూసి పరివాహక ప్రాంతంలోని అక్రమ నిర్మాణాలను, కొత్తపేట రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నెం.52లో టెన్నిస్ కోర్ట్ పేరుతో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను సరూర్‌నగర్ సర్కిల్ అధికారులు చైతన్యపురి పోలీసుల సహకారంతో కలిసి జేసీబీ సహాయంతో రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసి పరివాహక ప్రాంతాన్ని కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు. చైతన్యపురి డివిజన్ పరిధిలోని మూసీ నదీ పరివాహక ప్రాంతం, బఫర్ జోన్‌లో వ్యర్థాలను డంప్ చేసినా, అక్రమ కట్టడాలు నిర్మించినా, కబ్జాలకు యత్నించినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ సుధ, టీవీఎస్ కిష్టయ్య, వీఆర్ఏలు నాగలక్ష్మి, స్వామి, మున్సిపల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధికి కృషి : కార్పొరేటర్ లచ్చిరెడ్డి



పార్కులో నూతన బోరు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

వనస్థలిపురం, మే 20 ప్రభాతవార్త: బి.యన్.రెడ్డినగర్ డివిజన్ వైదేహినగర్ కాలనీ రోడ్ నెంబర్ 1 పార్కులో నూతన వాటర్ బోర్ పనులను డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలోని సమస్యలను పరిష్కారం చేసే విధంగా, కాలనీ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, సభ్యులు వెంకటేశ్వర్లు, మల్లేశం, కృష్ణారావు, కృష్ణారెడ్డి, కృష్ణయ్య, జంగారెడ్డి, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీబీఎస్ఇ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్

నాచారం, మే 20 ప్రభాతవార్త : ఇటీవల విడుదలైన సీబీఎస్ఇ 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ విధ్యార్థులను స్కూల్ యాజమాన్యం ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ హేమ మాడభూషి మాట్లాడుతూ ఉపాధ్యాయుల, విద్యార్థుల సమిష్టి కృషి, చిత్తశుద్దితోనే అద్భుత ఫిలితాలు వచ్చాయని పేర్కొన్నారు. సిబిఎస్ఇ పరీక్షలో తమ విద్యార్థులు 97 శాతం మార్కులను సాధించడం జరిగిందన్నారు. 95 శాతం కంటే ఎక్కువ మార్కులను ఇద్దరు, 31 మంది విద్యార్థులు 90శాతంఏ1 కంటే ఎక్కువ మార్కులు సాధించారని చెప్పారు. బోర్డు పరీక్షకు 63 మంది విద్యార్థులు హాజరు కాగా నైమిష్ రాతి97 శాంతంతో టాపర్‌గా, రెండవ స్థానంలో శ్రేయ రాజ, ఎం.రిషిక, 95.2 శాతం, 3వ స్థానంలో ఆయూషి దీపంకర్ 93.4 శాతం, 4వ స్థానంలో నేత్ర కనకం 92.6శాతం, నాదుపల్లి అగస్త్య91వ శాతంతో స్కూల్ టాపర్‌గా నిలిచిన వారందరిని యాజమాన్యం అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మీన, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్ ఛైర్మన్‌గా రాజ్‌కుమార్

హయత్‌నగర్, మే 20 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ ఛైర్మన్‌గా పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కుంట్లూర్ గ్రామానికి చెందిన బర్రె రాజ్‌కుమార్‌ను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు నాగరిగారి ప్రీతమ్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ మేరకు ప్రీతమ్ ఆయనకు నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు దన్యవాధాలు తెలిపారు. కార్యక్రమంలో రాజశేఖర్, ఉదయ్ కుమార్, పారందస్వామి, కొంగరినవీణ్, నర్సింగ్, సాంబ పాల్గొన్నారు.

## మార్కెట్ల అభివృద్ధికి కృషి : అనితానాయక్

మలక్‌పేట, మే 20 ప్రభాతవార్త: హైదరాబాద్ మార్కెట్ పరిధిలోని మార్కెట్లను ఆధునీకరించి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ అనితానాయక్, వైస్‌చైర్మన్ భూమేష్‌లు తెలిపారు. మలక్‌పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్‌జిఎస్ దామోదర్‌కు పుష్పగుచ్చాలను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. రైతులకు మెరుగైన గిట్టుబాటు ధరను అందించడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు లలిత, రాముయాదవ్, నరేష్, గ్రేడ్ 3 కార్యదర్శి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వైద్య చికిత్సకు సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరు

సరూర్‌నగర్ 20 ప్రభాతవార్త: మీర్‌పేట్ కార్పొరేషన్‌కు చెందిన పేద యువకుడు తీవ్ర అనారోగ్యానికి గురైన ఆలువాల వెంకటేష్ వైద్యచికిత్స కోసం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి సిఎం రిలీఫ్‌ఫండ్‌నుండి రూ.60 వేలు మంజూరు చేయించారు. ఈ మేరకు శనివారం ఆమె తన క్యాంపు కార్యాలయంలో చెక్కును వెంకటేశ్‌కు అందజేశారు. ఈ సందర్బంగా వెంకటేశ్ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 9వ డివిజన్ బిఆర్ఎస్ ఇంఛార్జి రామిడి నర్సిరెడ్డి, మాదగోని సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుని కుటుంబానికి చేయూత

సరూర్‌నగర్ 20 ప్రభాతవార్త: గుండెనొప్పితో హఠాన్మరణం చెందిన మీర్‌పేట్ కార్పొరేషన్ నందిహిల్స్‌కు చెందిన యువకుడు శివ కుటుంబానికి నందిహిల్స్ సెంట్రల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు చేయూతనిచ్చారు. డైరీ పార్లర్ నడుపుకునే శివ మృతి చెందడంతో పెద్ద దిక్కులేని ఆయన కుటుంబానికి అసోసియేషన్ తరపున నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో ఏదుదొడ్ల సురేందర్‌రెడ్డి, కాల్వ కృష్ణారెడ్డి, సుధీని రామ్‌రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, రవికుమార్, కోటేశ్వర్‌రెడ్డి, గోవింద్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ఆర్ సెంటర్‌ను వినియోగించుకోవాలి



ఆర్.ఆర్.ఆర్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్

మల్కాజిగిరి, మే 20 ప్రభాతవార్త: ఈస్ట్ అనంద్‌భాగ్ డివిజన్ పరిధిలోని పీవిఎన్ కాలనీలో ఆర్ఆర్ఆర్ సెంటర్‌ను కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్, ఎంఎంహెచ్ఓ వెంకటరమణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేరీ లైఫ్ – మేరీ స్వఛ్ షహర్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారం ఏర్పాటయిన ఈ సెంటర్లను ప్రారంభించి, ప్రజలు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్ వైజర్లు మనోహర్‌రెడ్డి, నాగరాజు, రాములు, శేఖర్, నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్‌రావు శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాధవ నిలయంలో ఆర్ఆర్ఆర్ సెంటర్ ప్రారంభం : కార్పొరేటర్ అరుణ



ఆర్.ఆర్.ఆర్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ అరుణ

సైదాబాద్, మే 20 ప్రభాతవార్త: స్వచ్ఛభారత్‌లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. ఎస్‌బిహెచ్ ఎ కాలనీలోని మాధవ నిలయంలో ఏర్పాటు చేసిన ఆర్.ఆర్.ఆర్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ రెడ్యూస్, రీ యూజ్, రీ సైకిల్(ఆర్.ఆర్.ఆర్) సెంటర్‌లు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మేరీ లైఫ్, మెరా స్వచ్ఛ షెహర్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేయబడుతున్నాయన్నారు. ప్రజలు ఎవరైనా ఉపయోగించిన లేదా ఉపయోగించని ప్లాస్టిక్ వస్తువులు, దుస్తులు, ఫుట్‌వేర్, పుస్తకాలు, ఆట వస్తువులను ఆర్.ఆర్.ఆర్ సెంటర్స్‌లో ఇవ్వవచ్చునని వీటిని వినియోగం లోకి తేవడం లేదా వీటి ద్వారా కొత్త ఉత్పత్తులను తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రవి, గోవింద్‌రెడ్డి, కోమల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలలో కళాకారుల పాత్ర ఎనలేనిది : సిపిఐ నాయకులు



రావినారాయణరెడ్డి కాలనీలో నివాళులర్పిస్తున్న నాయకులు

హయత్‌నగర్, మే 20 ప్రభాతవార్త: గత దశాబ్ద కాలంగా సీపీఐ ప్రజా పోరాటంలో పాటలు పాడి ప్రజలను చైతన్య పరచడంలో దివంగత నాయకుడు మారేడు చిన్న కీలకపాత్ర పోషించారని ప్రజా నాట్యమండలి రాష్ట్రకార్యదర్శి పల్లె నర్సింహ, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రాచారి, రాష్ట్రకౌన్సిల్‌సభ్యులు యాదిరెడ్డి అన్నారు. మారేడు చిన్న ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకుని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధి రావినారాయణరెడ్డి కాలనీలో ప్రజాజ నాట్యమండలి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాలచారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు మారేడు చిన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ని వాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అబ్దులాపూర్‌మెట్ మండలంలో పార్టీ కార్యక్రమాలు, ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించిన చిన్న కరోనా మహమ్మరితో మృతి చెందడం కుటుంబానికి, పార్టీకి తీరని లోటన్నారు. జీవ పరిణామ క్రమంలో జరిగిన ప్రతి విషయంలో, ప్రజా ఉద్యమాలలో కవులు, గాయకుల పాత్ర ఎంతో ఉందన్నారు. కరోనా కారణంగా ఎంతో మంది కవులు, గాయకులు మృతిచెందడం విషాదకరమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, నాయకులు నర్సింహ, యాదగిరి, దాసరి ప్రసాద్, నవనీత, నారాయణ, అరుణ పాల్గొన్నారు.

## తుర్కయంజాల్ మున్సిపాలిటీలో ఆర్ఆర్ఆర్ సెంటర్లు ప్రారంభం : కమిషనర్ సాబేర్ ఆలీ



ఆర్ఆర్ఆర్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న కమిషనర్ సాబేర్ అలీ

తుర్కయంజాల్, మే 20 ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో 7 చోట్ల ఆర్ఆర్ఆర్ సెంటర్లను శనివారం ప్రారంభించినట్లు కమిషనర్ సాబేర్ అలీ తెలిపారు. మేరీ లైఫ్ – మేరీ స్వఛ్ షహర్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారం ఏర్పాటు అయిన ఈ సెంటర్లను కమిషనర్ ప్రారంభించి, ప్రజలు ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. చెత్తను తగ్గించటం, పునర్వినియోగం, పునఃప్రకియతో ఎంతో ఉపయోగం ఉంటుందని, ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ఆయా సెంటర్లలో పాత పుస్తకాలు, ప్లాస్టిక్ వస్తువులు, ఇనుప వస్తువులు, ఆట బొమ్మలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, పాత బూట్లు, చెప్పులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ సత్యనారాయణ, ఏఈ గుణాకర్, ఎస్ఐ ప్రవీణ్, జవాన్‌లు, ఆర్‌పిలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలి : కార్పొరేటర్ పవన్‌కుమార్

ఎల్.బి.నగర్, మే 20 ప్రభాతవార్త : కొత్తపేట డివిజన్‌ని క్లీన్ అండ్ గ్రీన్‌గా తయారు చేయడమే ప్రధాన లక్ష్యమని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ పేర్కొన్నారు. సత్యనగర్ పార్కులో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో రెడ్యూస్ రైస్ రీసైకిల్ మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ షేహర్ కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలలో ఉన్నటువంటి ప్లాస్టిక్ బాటిల్లు, కవర్లు, పుస్తకాలు, పేపర్లు తీసుకువచ్చి ఒక దగ్గర ఏర్పాటు చేసి వెంటనే వాటిని రీసైకిల్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. కొత్తపేట డివిజన్‌ను స్వచ్ఛ డివిజన్‌గా ఏర్పాటు చేయడమే ప్రధాన లక్ష్యంగా చెత్త రోడ్లపై వేయకుండా స్వచ్ఛందంగా శుభ్రంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ప్రమాణం చేశారు. అంచలంచలుగా డివిజన్ క్లీన్ అండ్ గ్రీన్‌గా తయారు చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శుక్లా, ప్రధానకార్యదర్శి రవికుమార్, జవాన్ లక్ష్మయ్య, రాంకీ సంస్థ విజయభారతి, ఎస్ఎఫ్ఈ ప్రేమ్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నాదర్‌గుల్ వార్డు కార్యాలయంలో విద్యుత్ సమస్యల పరిష్కారంపై మేయర్ సమావేశం

సరూర్‌నగర్ 20 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్ వార్డు కార్యాలయంలో శనివారం విద్యుత్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఇటీవల నాదర్‌గుల్‌లో విద్యుత్ సమస్యలు తలెత్తుతుండడంతో స్పందించిన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి వార్డు కార్యాలయంలో కార్పొరేటర్లతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యల పరిష్కారంపై తుర్కయాంజాల్ ఎఇ శ్రీనివాస్‌రెడ్డితో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఎఇకి సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్‌రెడ్డి, నిమ్మల శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.